నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
## అన్నమయ్య
గురువారం 6 మార్చి 2025 : పేజీలు 8



ప్రధానమంత్రి కార్యాలయం న్యూఢిల్లీ



ముఖ్యమంత్రి కార్యాలయం అమరావతి



కలెక్టర్ కార్యాలయం రాయచోటి అన్నమయ్య జిల్లా





# కబ్జాకోరులకు కొమ్ము కాస్తారా...! కోరలు తీస్తారా....?

### తాళ్లపాక చెరువు కబ్జాలపై స్పందించిన ప్రధానమంత్రి కార్యాలయం

**చెరువును సంరక్షించాలని పీఎంఓ నుంచి సీఎంఓకు, సీఎంఓ నుంచి కలెక్టరుకు ఆదేశాలు**

**తాళ్లపాక చెరువు పునరుద్ధరణ బాధ్యత కలెక్టరుదే!**

చారిత్రక నేపథ్యమున్న తాళ్లపాక చెరువులో అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీ కబ్జాలను తొలగించాలని న్యాయవాది కానాల ఖగేశ్వర్ రెడ్డి పీఎం నరేంద్రమోడీకి చేసిన ఫిర్యాదుపై ప్రధానమంత్రి కార్యాలయం స్పందించింది. ఆయన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి సిఫారసు చేసింది. ఈ విషయాన్ని సీఎంఓ అధికారులు ఫిర్యాదుదారుడైన ఖగేశ్వర్ రెడ్డికి మంగళవారం సమాచారం అందించారు. ఆయన నుంచి మరిన్ని వివరాలు తీసుకుని ప్రజాఫిర్యాదుల విభాగంలో ఏఎన్ఎంవై20250304474 గా రిజిస్టర్ చేసి ఈ ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాల్సిందిగా సిఫారసు చేస్తూ కలెక్టరుకు పంపించారు.

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:**

పూర్వాపరాలు...

తాళ్లపాక చెరువులో యూనివర్సిటీ కబ్జాల వెలికితీత, తదనంతర పరిణామాలను ఓసారి అవలోకన చేసుకుందాం. మొదటిసారిగా నేటి దినపత్రిక సూర్య గత ఏడాది అక్టోబరు 23వ తేదీన "కాలేజీవాళ్ల కబంధ హస్తాల్లో తాళ్లపాక చెరువు", "కాలేజీ నుంచి కలల సౌధం దాకా యధేచ్ఛగా కబ్జాలు" అనే శీర్షికలతో రెండు కథనాలు ప్రచురించింది. అప్పటినుంచి చెరువు కబ్జా అంశం తెరమీదకు వచ్చింది. సూర్యతోపాటు కొన్ని పత్రికలు కూడా పలు కథనాలు ప్రచురించాయి. విద్యార్థి సంఘాల, రాజకీయ పార్టీలు నాయకులు చెరువు కబ్జాలను ఖండించారు. మిగతా 2లో

## సమాజ సేవాకార్యక్రమాల్లో
# అసలైన ఆణిముత్యం

### - మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతున్న "స్వాతి" కిరణం
### - అనతికాలంలో అందరి ప్రశంసలు అందుకుంటున్న ధాత్రి ఫౌండేషన్



డాక్టర్ స్వాతిచక్రపాణి

**మదనపల్లె, మేజర్ న్యూస్:** సమాజంలో స్వేచ్ఛగా జీవించాలంటేనే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో అనేక ఒడిదొడుకులను ఎదుర్కొని ధాత్రి ఫౌండేషన్ ఏర్పాటు చేసి విభిన్న రకాల సేవా కార్యక్రమాలను చేపట్టి అందరి ప్రశంసలను అందుకుంటున్నారు డాక్టర్ శంకారపు స్వాతి.మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె చేపట్టిన కార్యక్రమాలపై ప్రత్యేక కథనం.

**డాక్టర్ స్వాతిచక్రపాణి తన మాటల్లో...**



ఈ సందర్భంగా బుధవారం డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ ప్రస్తుత మహిళల జీవిత ప్రయాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురవుతాయని వాటిని ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో మహిళలు అద్భుత ప్రగతి సాధించడం గర్వకారణమన్నారు. ఓర్పు,సహనం, పట్టుదల ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చుననేందుకు తన జీవితమే నిదర్శనమన్నారు.



ముందుగా మహిళా లోకానికి జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,మహిళల్లో చైతన్యం నింపడమే తన సంకల్పమని ఆమె తెలిపారు. 2019లో ధాత్రి ఫౌండేషనుని ప్రారంభించి 2000 మంది మహిళలకుపైగా ఉచిత ఉపాధి శిక్షణలు నేర్పించడం,మదనపల్లెలో 20 అక్షరధాత్రి సెంటర్లలో పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ చెప్పిస్తూ వారికి పౌష్టికాహారాన్ని కూడా అందజేస్తున్నామని,దీర్ఘకాలిక రోగులకు,క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల 100 మందికిపైగా నెలసరి నిత్యావసర మిగతా 2లో



# రైల్వే నాడు కళ కళ - నేడు వెలవెల

### -కరోనా సాకుతో ఉన్న రైళ్లను ఆపేసి నా రైల్వే అధికారులు
### - కరోన తర్వాత పునరుద్ధరణ చేయుడంలో విఫలం
### - డివిజన్ స్థాయిలో అన్ని వసతులు ఉన్న రైల్వే కేంద్రం

**నందలూరు మేజర్ న్యూస్:**నందలూరు రైల్వే కేంద్రంలో బ్రిటిష్కాలం నుండి ఎంతో ప్రాచుర్యంలో ఉండేది. వసతులు బాగా ఉన్నందున ఒకటి బ్రిటిష్వారే ఈ ప్రాంతం అయితే రైల్వే కి కేంద్ర పొడవుగా ఉంటుందని గ్రహించి స్టీమ్ లోకోషెడ్ ప్రారంభించి రైలు సర్వీసులను నడపడం జరిగేది. కాలక్రమేనా రైల్వే అభివృద్ధి చెందుతూ ముందుకు సాగడం నందలూరును అటకపడేశారు. గుంతకల్ డివిజన్ తరువాత అంతటి రైల్వేస్థలము కలిగిన మిగతా 2లో

# కబ్జాకోరులకు కొమ్ము కాస్తారా..! కోరలు తీస్తారా ?

**(మొదటి పేజీ తరువాయి)**కొందరు స్పందించి అధికారులకు ఫిర్యాదులు కూడా చేశారు. వీటిలో ముఖ్యమైనది టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కలెక్టరుకు చేసిన ఫిర్యాదు. ఈ ఫిర్యాదును కలెక్టరు రాజంపేట సబ్ కలెక్టరుకు పంపి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. దీంతో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు డీమ్డ్ యూనివర్సిటీ యాజమాన్యం కబ్జాలపై పూర్తి అవగాహన ఉన్న ఇద్దరు జర్నలిస్టులను, ఇద్దరు న్యాయవాదులను తీసుకుని వెళ్లి అక్టోబరు 26వ తేదీ సబ్ కలెక్టరును కలిసి సమస్యను విడమర్చి చెప్పారు. ఈ సందర్భంగా న్యాయవాదులు కానాల విజయభాస్కర్ రెడ్డి, కానాల ఖగేశ్వర్ రెడ్డి, జర్నలిస్టు ఆకేపాటి శివశంకర్ రెడ్డి మరిన్ని వివరాలు, ఆధారాలు జోడిస్తూ మరో కంప్లయింట్ ఇచ్చారు. అది చూసిన సబ్ కలెక్టర్ చాలా వివరంగా ఉందంటూ కృతజ్ఞతలు చెప్పారు. తర్వాత నాలుగు రోజులకు తన బంగళాకొచ్చి దౌర్జన్యం చేశారంటూ ఇద్దరు న్యాయవాదులపై కేసు నమోదు చేయాలని సబ్ కలెక్టర్ తన పీఆర్వోతో పోలీసులకు ఫిర్యాదు చేయించారు. ఈ విషయం తెలుసుకున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కంగు తిన్నారు. తాము పిలిస్తే వచ్చిన వాళ్లపై కేసు పెట్టించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అది తప్పుడు ఫిర్యాదని, కేసు కట్టకుండా చేయాలని ప్రయత్నించారు. కానీ ఈ విషయం తెలుసుకున్న న్యాయవాదులు వారిని వారించారు. వీలైతే రెకమెండేషన్ పెట్టి మరీ ఆ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ కట్టించమన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా పొద్దున్నుంచి సాయంత్రం దాకా వెయిట్ చేయించడమే కాకుండా అప్పాయింట్ మెంట్ ఉందని పీఆర్వోను గట్టిగా అడిగినందుకే కేసు కట్టిస్తుందా? అని వాళ్లు మండిపడ్డారు. అలా అడగడం ఏ రకంగా నేరమవుతుందో తాము చూసుకుంటామన్నారు. కేసు కట్టాక పోలీసులు ఎఫ్ఐఆర్ కాపీ కూడా ఇవ్వలేదు. కోర్టులో ఎఫ్ఐఆర్ కాపీ తీసుకున్న న్యాయవాదులు అందులో లొసుగులన్నింటినీ సూచిస్తూ ఈ కేసుకు ఏమాత్రం చట్టబద్ధత లేనందువల్ల కొట్టివేయాలని హైకోర్టులో క్వాష్ పిటీషన్ వేశారు. దాంతోపాటు న్యాయవాదులుగా ప్రజాప్రయోజనాల విషయంలో తాము చొరవ చూపిస్తే కబ్జాకోరులతో కుమ్మక్కై తమపై కేసు నమోదు చేయించడంపైనా విచారణకు ఆదేశించాలని కోరారు.

### తప్పుడు కేసుతో మొదలైన తిప్పలు

సబ్ కలెక్టర్ లాయర్లపై తప్పుడు కేసు పెట్టిన దగ్గర్నుంచి కబ్జాకోరులకు, రెవెన్యూ అధికారులకు కష్టకాలం మొదలైంది. ఈ తరుణంలోనే అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీకి హైవే నుంచి ఉన్న సిమెంట్ రోడ్డు కూడా కబ్జానేనంటూ నేటి దిన పత్రిక సూర్య పత్రిక "తాళ్లపాక చెరువులో ఫోర్ లేన్" శీర్షికన నవంబర్ 11న కథనం ప్రచురించింది. తర్వాత బోయినపల్లి వాసుల స్మశానం కబ్జా కూడా తెర మీదకు వచ్చింది. అధికారపార్టీల నాయకులు కబ్జాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితుల్లో అధికారులు తూతూ మంత్రంగా చెరువు సర్వే చేశారు. ఈ సందర్భంగా బోయినపల్లి వాసులు తమకు స్మశానం హద్దులు చూపించాలని అధికారులను అడిగారు. అందుకు వాళ్లు స్పందిస్తూ ఇది చెరువు తొట్టె అని, ఇన్నాళ్లూ మీరిక్కడ శవాలను పూడ్చుకోవడమే తప్పని చెప్పారు. దీనిపై బోయినపల్లి గ్రామస్తులు ఆవేదన చెందడంతో చెరువులో శవాలను వేసుకోకూడదుగానీ "ఫోర్ లేన్ వేసుకోవచ్చా" అంటూ డిసెంబర్ 23న సూర్య పత్రిక మరో కథనం ప్రచురించింది. దీనిపై రాజంపేట తహసీల్దారు స్పందించి అదేరోజున నోటీసు ఇచ్చేశారు. ఎకరా 48 సెంట్లు చెరువు కబ్జాచేసి రోడ్డు వేశారని, 15 రోజుల్లో తొలగించాలని అందులో హెచ్చరించారు.

### తెరపైకి సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

ఆరోడ్డు తొలగిస్తే తలకాయ తీసేసినట్లు అయిపోతుందనుకున్న ఆ యూనివర్సిటీ యాజమాన్యం రెండేళ్లు ఆలస్యంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహించ తలపెట్టింది. ఆ పేరిట పెద్ద పెద్ద కార్యక్రమాలు ఏర్పాటు చేసి తమ పలుకుబడిని చూపించాలనుకుంది. తద్వారా జిల్లా అధికార యంత్రాంగాన్ని చెప్పుచేతల్లో పెట్టుకోవాలని ప్లాన్ చేసింది. డ్రగ్స్ అవేర్నెస్ ర్యాలీ పెడితే యూనివర్సిటీనే డ్రగ్స్‌కు కేంద్రమని, వాళ్లు అవగాహన ర్యాలీ చేయడం ఏంటని విద్యార్థి సంఘాలు ఎద్దేవా చేశాయి. ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీకి చెందిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును ఆహ్వానించారు. యూనివర్సిటీని వివాదాలు చుట్టుముట్టిన నేపథ్యంలో మీ రాకను సొమ్ము చేసుకునేందుకే ఆహ్వానించారని ఇక్కడినాయకులు ఆయనకు ఉప్పందించడంతో ఆయన రానని చెప్పారు. దీంతో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను ఆహ్వానించారు. ఆయన ఓకే అన్నారు. ఈ విషయం తెలిసి న్యాయవాది కానాల విజయభాస్కరరెడ్డి ఆయన పర్సనల్ నెంబరుకు ఫోన్ చేసి మరీ ఈ కార్యక్రమానికి హాజరు కావద్దని కోరారు. మీరు వస్తే చెరువు కబ్జాకు సపోర్టు చేసినట్టు అవుతుందని, అందువల్లే మీకు ఈ విషయం తెలియజేస్తున్నానని చెప్పారు. ఫోన్‌లో మాట్లాడిన ఆయన పీఏ వాట్సాప్‌లో వివరాలు పంపితే సారుకు చెబుతానన్నారు. దీంతో చెరువుతోసహా ఆ యూనివర్సిటీ యాజమాన్యం చేసిన అనేక చట్టవ్యతిరేక పనుల వివరాలన్నీ కటింగులు పంపారు. అయినప్పటికీ ఆయన సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు హాజరయ్యారు. అంతేకాకుండా ఆ కార్యక్రమానికి సపోర్టుచేసిన వాళ్లను, యూనివర్సిటీ ఉద్యోగులను 10 నుంచి 15 నిమిషాల పాటు సన్మానించారు. ఇలా చేయడం చూసినా కొందరు సోషల్ మీడియాలో విమర్శలు గుప్పించారు. పాపాల పుట్టలో పాలు పోశారంటూ గవర్నర్‌పై దుమ్మెత్తి పోశారు. అదేకోవలో మరో లాయరు ఖగేశ్వర్ రెడ్డి జనవరి 13వ తేదీ తాళ్లపాక చెరువులో యూనివర్సిటీ కబ్జాలపైన, రాజ్యాంగ పదవిలో ఉంటూ కబ్జాకోరులకు వత్తాసు పలికేలా వ్యవహరించిన గవర్నర్ బండారు దత్తాత్రేయపైనా చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రికి ఫిర్యాదుచేశారు. దాన్ని పరిశీలించిన ప్రధానమంత్రి కార్యాలయం ఇటీవల ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపడంతో తాళ్లపాక చెరువు, అన్నమాచార్య యూనివర్సిటీ మరోసారి తెరపైకి వచ్చాయి.

### ఇప్పుడా ఫోర్ లేన్ స్మశానానికంట!

హైవే నుంచి యూనివర్సిటీకి ఉన్న సిమెంటు రోడ్డును తొలగించాలని 15 రోజులు టైం పెట్టి నోటీసు ఇచ్చిన తహసీల్దారు తర్వాత వారం రోజులు టైం పెట్టి రెండో నోటీసు కూడా ఇచ్చారు. తర్వాత ఆ రోడ్డు జోలికి పోలేదు. విషయాన్ని పక్కదారి పట్టించడానికి ఆ రోడ్డు పక్కనున్న ప్రహరీ కొట్టేశారు. ఆ పక్కనే ఉన్న బోయినపల్లి వాసుల స్మశానవాటిక సమస్యను పరిష్కరించారు. ఇంతకీ రోడ్డు ఎప్పుడు తొలగిస్తారని తహసీల్దారును అడిగితే ఆ రోడ్డు తొలగించేది లేదని, అది స్మశానానికని చెబుతున్నారు. మొన్నటిదాకా ఈ రోడ్డు తమదని, ఈ దారిన శవాలను తీసుకెళ్లడానికి వీల్లేదని అడ్డు చెప్పిన యూనివర్శిటీ యాజమాన్యం ఈ రోజు అదే శవాల పేరు చెప్పుకుని రోడ్డును నిలబెట్టుకోవాలని చూస్తోందని దీన్నిబట్టి అర్థమవుతోంది.

### నిజంగానే ప్రిన్సిపల్ సెక్రటరీ చెప్పారా?

విషయాన్ని ఇలా పక్కదారి పట్టించడానికి కారణం ఏంటని ఆరా తీస్తే యూనివర్సిటీ వాళ్లకు రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ రెకమెండేషన్ చేశారని వినికిడి వస్తోంది. చెరువు సంకనాకి పోయినా పర్వాలేదు, యూనివర్సిటీని రక్షించండని ఆయన చెప్పి ఉంటారా?, ఆయన పేరు వాడుకుని జిల్లా యంత్రాంగం పబ్బం గడుపుకొంటోందా? అనేది తేలాల్సి ఉంది. ఎందుకంటే తెలిసిగానీ, తెలీకగానీ వైఎస్సార్సీపీ వాళ్లకు ఏ పని చేసినా సహించను అని ముఖ్యమంత్రి బాహాటంగా చెబుతుంటే ఆ పార్టీ నాయకులకు చెందిన ఈ యూనివర్సిటీ కబ్జాలను వెనకేసుకురమ్మని ప్రిన్సిపల్ సెక్రటరీ అంతటోడు ఎలా చెబుతారనేది ప్రశ్న. ఈ అయోమయం నుంచి తేరుకోకముందే యూనివర్సిటీ కబ్జాలపై ప్రధానమంత్రి కార్యాలయం రూపంలో మరో ఫిర్యాదు వచ్చి కలెక్టర్ దగ్గర కూర్చుంది. ఈ పరిస్థితుల్లో కలెక్టర్ మరోసారి సీఎంఓ పేరు వాడి కబ్జాకోరుల కొమ్ము కాస్తారా! లేక పీఎంఓ పేరు వాడి కోరలు తీస్తారా? అనేది చర్చనీయాంశంగా మారనుంది.

### తప్పు చేయడం పెద్ద క్వాలిఫికేషన్ అయిపోయింది

**బి కానాల ఖగేశ్వర్ రెడ్డి, న్యాయవాది (ఫిర్యాదుదారుడు)**



ఇలాంటి అక్రమాలను ఉపేక్షిస్తూ పోతే సమాజం పూర్తిగా పెడదోవ పడుతుంది. అప్పుడు అరాచకమే రాజ్యం ఏలుతుంది. ఇప్పటికే తప్పు చేసి డబ్బులు సంపాదించడం అనేది పెద్ద క్వాలిఫికేషన్ అయిపోయింది. మంచిగా బతికేవారు ఇప్పటికైనా మేలుకోకపోతే మంచికి మనుగడ ఉండదు. తాళ్లపాక చెరువు విషయానికొస్తే అది కేవలం పర్యావరణ సమస్య మాత్రమే కాదు. అన్నమాచార్యుడు నడయాడిన ప్రాంతం. అంటే చారిత్రాత్మక ప్రదేశం. పైగా చెరువును కబ్జా చేసిన యూనివర్సిటీ యాజమాన్యానిది పెడధోరణి. ఈ ధోరణి కొనసాగితే వ్యవస్థలు ఉప్పుకు పనికిరాకుండా పోతాయి. అందుకే ఈ విషయంలో ఎందాకైనా పోవడానికి సిద్ధంగా ఉన్నాం. తాళ్లపాక చెరువు పునరుద్ధరణకు గ్రీన్ ట్రిబ్యునల్లో కేసు వేసే దిశగా ఇప్పటికే అన్నమాచార్య యూనివర్సిటీ ఛాన్సలరుకు, జిల్లా కలెక్టరుకు, రెవెన్యూ, ఫారెస్ట్, ఎన్విరాన్మెంటల్ ప్రిన్సిపల్ సెక్రటరీలకు నోటీసులు కూడా పంపించాం.

# సమాజ సేవాకార్యక్రమాల్లో అసలైన ఆణిముత్యం

**(మొదటి పేజీ తరువాయి)**సరుకుల్ని ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు.బాలింతలు, గర్భవతులకు పేదవారికి ధాత్రి సంస్థ ద్వారా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు.కరోనా సమయంలో మదనపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు దాదాపు రెండు సంవత్సరాలపాటు కొన్ని వేల మందికి భోజనాలని అందించామన్నారు.మదనపల్లిలో వెలసిన ఆనంద నిలయం ఇది అలసిన వృద్ధ జీవితాలకి ఆనందాన్ని అందించే ప్రయత్నంలో భాగంగా ధాత్రి ఫౌండేషన్ నెలకొల్పిన వృద్ధుల ఉచిత డే కేర్ సెంటర్ ఆనంద నిలయం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇక్కడ వృద్ధులు ఉదయం నుంచి సాయంత్రం దాకా టిఫిన్,కాఫీ,మధ్యాహ్న భోజనం,సాయంత్రం స్నాక్స్,టీ,మరియు ఆటవిడుపు కార్యక్రమాలైన పాచికలు,దాయాలు, వైకుంఠపాళీ,మొదలకు ఆటవిడుపు కార్యక్రమాలు,భజనలు,ఆట పాటలతో,సాయంకాలం దాకా సరదాగా గడిపి ఇంటికి వెళతారని,ఇది తమకెంతో ఆనందాన్నిస్తుందన్నారు.ఇంటికి వెళ్లేటప్పుడు రాత్రికి ఎవరైనా భోజనాలు చేసుకునే వసతి,మరియు శక్తి లేనివారు వారు రాత్రికి తినడానికి సరిపడా భోజనాన్ని ప్యాక్ చేసుకొని కూడా తీసుకెళ్లొచ్చునన్నారు. స్వేచ్ఛ మరియు సంతోషాలు వృద్ధులకు తప్పనిసరిగా ఉండాలని మా ఆలోచనల్లో ఓ ప్రయత్నమే ధాత్రి – ఆనంద నిలయం అంటున్నారన్నారు. ఆనంద నిలయంలో ప్రస్తుతం ఇక్కడ పడుకోవడానికి వసతులు లేవు,వృద్ధులు ఉండడానికి అధునాతన సౌకర్యాలతో గదులను నిర్మించి ఎవరూ లేని దీనస్థితిలో ఉన్న వృద్ధులను అక్కున చేర్చుకోవాలని ఉందని, ఎంతోమందికి వృద్ధులు సంతోషంగా గడిపే నిలయం చేయా ని ఉందని తమ భావాలని పంచుకున్నారు.ఆనంద నిలయంలోని పిల్లలు లేని వృద్ధదం పతులకు, నిరాదరణకు గురైన వారు బహుశా తమ సొంత పిల్లలు ఉన్న ఇంత చక్కగా చూసుకోరని, ఆనంద నిలయం తమ సంతోషాలకు ప్రేమాలయమని,ధాత్రి స్వాతి తమను సొంత తల్లిదండ్రులు కన్నా ఎక్కువగా చూసుకుంటుందని ఆనందభాష్పాలతో వారి అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై చేతివృత్తిదారులకు అవగాహన కల్పించి ధృపత్రాలతోపాటు టూల్ కిట్లను అందజేస్తున్నారు.తన భర్త చక్రపాణి సహాయ,సహకారాలతో ధాత్రి ఫౌండేషన్,ఆనంద నిలయం, అక్షరధాత్రి సెంటర్లను దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్న మహిళా శిరోమణి అంటూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు డాక్టర్ స్వాతి చక్రపాణి.ఆమె చేసిన నిస్వార్ధ సేవలకు అనేక అవార్డులు, పురస్కారాలు లభించాయి.మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించే శక్తి సామర్థ్యాలు భగవంతుడు ఆమెకు ఇవ్వాలని ఆకాంక్షించారు.






# రైల్వే నాడు కళ కళ – నేడు వెలవెల

**(మొదటి పేజీ తరువాయి)** ప్రాంతము నందలూరు. సుమారుగా 200 పైగా రైల్వే నివాస స్థలాలు కలిగి ఉన్న ఈ ప్రాంతం పై అధికారు లు చిన్న చూపు చూస్తూ చివరకు ఒక్క ఎక్స్ప్రెస్ ట్రైన్ కూడా నిలకడగా ఆగలేని పరిస్థితి ఏర్పడింది. కరోనా కి ముందు 10 నుండి 15 ఎక్స్ప్రెస్ ట్రైన్లు నిలబడేవి, కరోనా సమయంలో తర్వాత యధావిధిగా రైళ్లు ఆగుతాయి అనుకున్న మండల ప్రజలకు చేదు అనుభవం ఎదురయింది. నందలూరు స్టేషన్లో నేడు ఒకటైన ఆపడం కోసం అవస్థలు పడుతున్నారు. దీనికి అధికారులు కారణమా, నాయకులు మండలం పై శ్రద్ధ చూపకపోవడమా అన్న ఆలోచనలు ప్రజల్లో రేకెత్తిస్తుంది. ఏది ఏమైనాప్పటికీ చివరకు సామాన్యులకు కలిగే ఇబ్బందులు పై పెదవి విప్పడానికి ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడం శోచనీయం. గుంతకల్ డివిజన్ స్థాయిలో నందలూరు రైల్వే కేంద్రానికి ప్రత్యేక స్థానం ఉన్నప్పటికీ దీనిని నిర్వీర్యం చేసే దిశగా అడుగులు పడుతున్నాయని ప్రజలు ఉంటున్నారు. ఇక్కడ ఉన్న శాఖలను ఒక్కొక్కటిగా వేరే చోటికి తరలించుకు పోవడం నిదర్శనం. అన్ని సౌకర్యాలు ఉన్న ఈ ప్రాంతం కాదని ఏమీ లేని చోటుకి రైల్వే కి సంబంధించిన స్థలం కూడా లేని చోట కొత్త కార్యాలయాలు ఏర్పాటు చేయడం చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది. దీనిని నివారించడానికి రాజకీయ నాయకులు ముందుకు రాకపోవడం మరో కారణం, రాజకీయ నాయకుల స్వార్థం కోసం నందలూరు రైల్వే కేంద్రాన్ని బలి పశువును చేశారని అతిశయోక్తి లేదు. గతం లో ఈ కేంద్రం నందు రైల్వే కి సంబంధించిన అన్ని శాఖల అధికారులు ఇక్కడ నుండి తమ కార్యకలాపాలు నిర్వహించేవారు వారు నివాసం ఉండేందుకు రైల్వే కాలనీలు విలాసవంతమైన నిర్మించడం జరిగింది అవి నేడు పూర్తిగా నీలమట్టం చేసి ఉన్న రైల్వే స్థలం మొత్తం ఖాళీగా ఉంచారు. ప్రస్తుతం రైల్వేకి వస్తున్న ప్రాజెక్టులలో ఏ ఒక్కటి అయినా ఈ స్థలాల్లో ఏర్పాటు చేసి నందలూరు కి పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా చూడాలని స్థానిక ప్రజలు అధికారులను నాయకులను కోరుకుంటున్నారు.



**అరిగే మణి, రాయల్ మెడికల్ :**

**వనరులు ఉన్న ఉపయోగించుకోవడంలో విఫలం.**

నందలూరు రైల్వే పరంగా ఎంతో ప్రాచుర్యం పొందిది. ఇక్కడ రైల్వే కి సంబంధించి సుమారు 200 నుంచి 350 స్థలము ఉందని అలాగే మంచినీరు పుష్కలంగా కలిగిన ఈ ప్రాంతాన్ని కాదని రైల్వే అధికారులు వేరొక చోట తమ కార్యకలాపాలు చేయడం ఏమిటో మరి అర్థం కాని పరిస్థితి.



**షేక్ మహమ్మద్, అడ్వకట్,**

**లాభాపేక్ష కోసం రైలు నడపరాదు.**

రైల్వే ఎప్పుడు లాభాపేక్ష ను దృష్టి పెట్టుకుకొని రైలు సర్వీసులను నడపడం సమజసం కాదని, ప్రజా ప్రయోజనాలు పై కూడా ఉండాలని కోరు కుంటున్నాము. ఇదివరకు అలాగే ట్రైన్లో తిరిగి పునరుద్ధరించాలని కోరుకుంటున్నాము. ఇక్కడ నుండి విద్యార్థులు పలు ప్రాంతాలకు వెళ్లి విద్యనభ్యసిస్తున్నారని మరియు తిరుపతి హైదరాబాద్ కు హాస్పిటల్ పోయే వారు ఉన్నారు అని దీనిపై రైల్వే అధికారులు ఈ స్టేషన్ కి ట్రైన్లో నిలపదలను పునరుద్ధరించాలని ప్రజల తరఫున కోరుతున్నాము.

# ప్రత్యేక ప్రతిభావంతులు అన్ని రంగాల్లో రాణించాలి




**పీలేరు మేజర్ న్యూస్ :** ప్రత్యేక ప్రతిభావంతులు (వికలాంగులు) సకలాంగులతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ మాదిగ తెలియజేశారు. విహెచ్‌పిఎస్ సీనియర్ నాయకులు రామమోహన్ రెడ్డి, చిన్న రెడ్డప్ప, సుభహాన్ ల కోఆర్డినేషన్లో వి హెచ్ పి ఎస్ పీలేరు నియోజకవర్గ సాయి సమీక్ష సమావేశం ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు పీలేరు నియోజకవర్గ ఎం ఎస్ పి ఇన్చార్జి గండికోట వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మహా జననేత మంద కృష్ణ మాదిగ ప్రత్యేక ప్రతిభావంతుల కోసం కుల మతాలకతీతంగా అన్ని వర్గాలను కూడగట్టుకుని వారి హక్కుల కోసం పింఛన్ కోసం గతంలో అలుపెరుగని ఉద్యమాలు చేసి వారికి ప్రత్యేక స్థానాన్ని, రాష్ట్ర ప్రభుత్వం వారికి అందించే పించను పెంపుకు కృషి చేశారని అన్నగారి అడుగుజాడల్లో మరిన్ని ఉద్యమాలు చేసి ఇటువంటి ప్రతిభావంతులకు అండగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిలుస్తుందని భరోసా ఇచ్చారు. విహెచ్‌పిఎస్ సీనియర్ నాయకులు రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పదిమంది కోసం సామాజిక ఉద్యమాల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించిన మహోన్నత వ్యక్తి మందకృష్ణ మాదిగ అని ఆయన స్ఫూర్తితో నేను పీలేరు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పర్యటించి ఎమ్మార్పీఎస్ నాయకుల సహాయ సహకారాలతో పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పర్యటిస్తూ విహెచ్‌పిఎస్ నాయకుల సమస్యల పరిష్కార దిశగా ఉద్యమిస్తూ వి హెచ్ పి ఎస్ నూతన నాయకత్వాన్ని బలోపేతం చేస్తానని తెలియజేశారు. ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గతంలో 2007 సంవత్సరంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ పీలేరు నియోజకవర్గ పరిధి లో ఒంటెద్దు బండ్ల పైన ప్రత్యేక ప్రతిభావంతులతో కలిసి పీలేరు పట్టణ పురవీధులలో నిరసన ర్యాలీ తెలియజేసి అప్పటి రాష్ట్ర రాజధానికి హైదరాబాదుకు పీలేరు నుండి వికలాంగులను అధిక సంఖ్యలో తరలించి విహెచ్పిఎస్ నాయకత్వానికి అప్పుడే బీజం వేశామని మందకృష్ణ మాది ఆధ్వర్యంలో నూతనంగా మరింత నాయకత్వాన్ని బలోపేతం చేసి పీలేరులో వికలాంగుల సమస్యల పరిష్కార దిశగా పయనిస్తూ నూతన నాయకత్వాన్ని బలోపేతం చేసి రాష్ట్రంలోనే పీలేరు నాయకత్వాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి సీనియర్ నాయకులు ఈపూరి వెంకటరమణ, ఎంఆర్పిఎస్ పీలేరు నియోజకవర్గం కో ఇన్చార్జ్ అమరాల వెంకటరమణ, విహెచ్పిఎస్ నాయకులు భాస్కర, అమర్నాథ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, నరసింహులు, రవీందర్ రెడ్డి, ఖాదర్ బాషా, కనకమ్మ, నీరజ, ఎంఆర్పిఎస్ పీలేరు మండలం ఇన్చార్జ్ కిరణ్ కుమార్, కె.వి పల్లి మండలం ఇన్చార్జి రాము, యువ నాయకులు నరసింహ, రాజేష్, అన్నవరం, రాము, గంగాధర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పగడ్బందీగా మార్చి 17న పదవ తరగతి పరీక్షలు



## మండల విద్యాశాఖ అధికారి సుందర బాబు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** మార్చి 17వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని మండలంలో ఆరు కేంద్రాలను 1212 మంది విద్యార్థులు హాజరుకానున్నారని రైల్వేకోడూరు మండల విద్యాశాఖ అధికారి సుందరబాబు తెలిపారు. మొత్తం మండల పరిధిలో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేశామని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలను ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి బాలాజీ హై స్కూల్ బాబు శ్రీనివాసరాజు, విక్టరీ హై స్కూల్ నరసింహారెడ్డి ,ధరణి స్కూల్ సుకుమార్, గౌరీ శంకర్ గోపి, సిల్వర్ బిల్స్, డాల్ఫిన్ డేల్, తదితర పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కాలేజ్ చంద్రబాబు నాయుడుతోనే పూర్తి చేయగలిగాం

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు ,ఏపీలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర విభజన అనంతరం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడంతో కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కలికిరి జేఎన్టీయూ సకాలంలో పూర్తి చేయగలిగామని, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఈ మేరకు బుధవారం అసెంబ్లీ సమావేశంలో కలికిరి జేఎన్టీయూ కళాశాల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో వివరిస్తూ కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కలికిరికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఒకటే ఉండేదని, కుప్పంలో ద్రవిడ యూనివర్సిటీ కూడా ఉండేదని, ఈ రెండు యూనివర్సిటీల పరిధిలో జేఎన్టీయూ కళాశాల మాత్రమే లేదని అన్నారు. ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉన్న సమయంలో కలికిరికి జేఎన్టీయూ కళాశాలను తెచ్చుకోగలిగామని అన్నారు. ఆ మూడున్నర సంవత్సరాల కాలంలో ఇంచుమించు అన్ని భవనాలు పూర్తి చేశామని కొంత భాగం భవనాలు పూర్తి కాలేదని ఆయన అన్నారు. ఆ సమయంలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టడంతో మిగిలిన పనులు కూడా ఆయన సహకారంతో పూర్తి చేయగలిగే పని తద్వారా కలికిరిలో ప్రతిష్టాత్మక జేఎన్టీయూ కళాశాల సాధ్యమైందని ఎమ్మెల్యే కొనియాడారు. అదే వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ఉంటే అమరావతిని వదిలేసినట్టు కలికిరి జేఎన్టీయూ కళాశాలను అసంపూర్తి నిర్మాణాలను వదిలేసేవాడని ఆయన గుర్తు చేశారు. మదనపల్లి జిల్లా అవుతుందని వస్తున్న ప్రచారం నేపథ్యంలో




కలికిరి జేఎన్టీయూ కళాశాలలో యూనివర్సిటీగా మార్చి గుర్తింపు ఇవ్వాలని సభలో విన్నవించారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ప్రసంగం విన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర సమయంలో కలికిరి జేఎన్టీయూ గురించి ఎమ్మెల్యే తనతో చర్చించారని ప్రస్తుతం ఆ విధంగా జిల్లాకు ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. ప్రభుత్వ ప్రైవేటు విశ్వవిద్యాలయాలు కలిపి జిల్లాకు ఒకటి ఉండేటట్టు చర్యలు చేపడుతామని ఇందుకోసం ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని వివరించారు.

# ప్రతి ఒక్కరికి గూడు కల్పించాలనేదే ప్రభుత్వ లక్ష్యం : హౌసింగ్ పీడీ



**వీరబల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు ప్రతి ఒక్కరికి గూడు కల్పించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అని అన్నమయ్య హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆయన వీరబల్లి మండలాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పరిశీలించి వారిని చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఎన్ని లక్షల ఇండ్లు అయినా మంజూరు చేయలని ఆదేశాలు జారీ చేసినారన్నారు. కాబట్టి జిల్లాలో ఉండే అర్హత కలిగిన లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు పక్కా ఇండ్లు నిర్మించాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్కీమ్ ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన. - ఎన్టీఆర్ - 2-0 అని తెలిపారు. లబ్ధిదారులు తమ దరఖాస్తు ఫారాలను సంబంధిత సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ దగ్గర, కానీ మండల హౌసింగ్ ఏఈ ఆఫీసులో ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేసుకోవలన్నారు. ఈ స్కీమ్ కింద పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు కేంద్రం సాయం లేదా సబ్సిడీ ఇస్తుంది. దీనిని నేరుగా లబ్ధి దారుని ఖాతాలో జమ చేయబడునని తెలిపారు. ఈ స్కీమ్ వివరాలుముఖ్యంగా మురికివాడల్లో నివసించే వారికి, ఎస్సీ ఎస్టీ, వితంతు, మైనార్టీ వర్గాలు, దివ్యాంగులు సహా సమాజంలో వెనుకబడిన, అట్టుడుగు వర్గాల వారి కోసం ఈ పథకం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. వీధి వ్యాపారులు, చేతి వృత్తుల వారు, అంగన్ వాడీ వర్కర్స్ వంటి వారికి కూడా ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఇక ఇప్పటికే సొంత ఇల్లు ఉన్న వారికి స్కీమ్ వర్తించదనీ, మహిళలకు అధిక ప్రాధాన్యం ఉంటుందని చెప్పొచ్చు అన్నారు. వారే యజమానులుగా ఉంటే త్వరగా ఆమోదం లభిస్తుందన్నారు. దరఖాస్తు చేసుకునే వారికి కచ్చితంగా సొంత స్థలము కలిగి ఉండాలన్నారు, లేదంటే రెండవ విడతలో స్థలం ఇచ్చి ఇల్లు మంజూరు చేయబడునని తెలిపారు. భారత ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏదైనా గృహ నిర్మాణ పథకం నుంచి ప్రయోజనం పొంది ఉండరాదన్నారు. లబ్ధిదారుడు.. ఆర్థిక వెనుకబడిన వర్గానికి చెందినవారైతే ( ఈడబ్ల్యూసి) వారి వార్షికఆదాయంరూ. 3 లక్షలు దాటకూడదన్నారు. ఈ స్కీం లో చేరేందుకు భార్యాభర్తల ఆధార్ కార్డు, క్యాస్ట్ ఇన్‌కం సర్టిఫికెట్, వయసు , అడ్రస్ ప్రూఫ్, మొబైల్ నంబర్, బ్యాంక్ పాస్‌బుక్ ఉండాలన్నారు. ఇంటి కోసం అప్లై చేసేవారు ముందుగా పీఎం ఆవాస్ యోజన అధికారిక వెబ్‌సైట్లోకి వెళ్లాల్సి ఉంటుందన్నారు. లేదా సమీపంలోని సచివాలయం మరియు మీసేవ కేంద్రాల్లోకి లేదా కామన్ సర్వీస్ సెంటర్లోకి వెళ్లి అప్లై చేసుకోవచ్చు. పిఎంఏవై : కేంద్రం స్కీమ్.. పేదల సొంతింటి కల పూర్తి సహకారం అయ్యే విధంగా కేంద్రం ప్రభుత్వం వాటా రూ. 1.5 లక్షల సాయం మరియు రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 1.0 లక్ష , మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 0.5 లక్ష వెరసి రూ. 3-0 లక్షలు ఒక్కొక్క ఇంటికి, దీనికి అదనంగా షెడ్యూల్ కులాల వారికి రూ. 50,000 , షెడ్యూల్ తెగల వారికీ రూ 75,000 మరియు మగ్గం నేసే వారికి రూ. 50,000 రాష్ట్ర ప్రభుత్వం వాటాగా సబ్ ప్లాన్ నిధుల నుండి అందిస్తుందన్నారు. మొత్తం కలిపి ఒక్కొక్క ఇంటికి నాలుగు లక్షల రూపాయల చొప్పున మంజూరు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాలు జారీ చేశారన్నారు. కావునా అర్హులైన లబ్ధిదారులు అందరూ అప్లై చేసుకోవలసిందిగా ఆయన కోరారు. అలాగే పీఎంఏవై 2.0 -హౌసింగ్ డిమాండ్‌సర్వేపైఅవగాహనకలిగి ఉండాలన్నారు. జిల్లాలో ఇల్లు లేని నిరుపేదలు ఎవరూఉండకూడదని,అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయడమే లక్ష్యంగా పీఎంఏవై 2.0 డిమాండ్ సర్వేను వేగంగా చేపట్టాలనిఆయనతెలిపారు. ఈ సందర్భంగా ఆయనమంగళవారంఉదయం నియోజకవర్గంలోని ఉప కార్య నిర్వహణ అధికారి ,మండల సహాయక ఇంజనీర్లతో ,మండల కంప్యూటర్ ఆపరేటర్లు మరియు వర్క్ ఇన్స్పెక్టర్లతో స్థానిక హౌసింగ్ ఏఈ ఆఫీసు నందు నియోజకవర్గంలో ఇండ్ల పైన సమీక్షా సమావేశం నిర్వహించాన్నారు. జిల్లాలో ఇల్లు లేని పేదలు ఎవరూ ఉండకూడదని లక్ష్యంతో కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం కింద ఇళ్లను మంజూ రు చేస్తున్నాయని, ఈ గొప్పఅవకాశాన్ని నిరుపేదలందరూ వినియోగించుకునేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అసంపూర్తిగా ఉన్న గృహాలను వారాంతపులక్ష్యాలనుపెట్టుకొనిపూర్తి చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శినస్తున్న అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో మండల హౌసింగ్ ఏఈ హౌసింగ్ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com

గురువారం
6 మార్చి 2025

# హిందు, ముస్లింలు భాయి భాయి



- మత సామరస్యానికి ప్రతిక రాయచోటి
- అన్నదమ్ములా కలసి మెలసి నడవాలి
- మత విద్వేషాలకు అతీతంగా సోదరభావంతో మెలగాలి
- వదంతులు, పుకార్లను ప్రజలు నమ్మరాదు
- టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణంలో హిందూ, ముస్లీం సోదరులు భాయి భాయి అంటూ కలసి మెలసి ఉండాలని టిడిపి రాయచోటి పట్టణ అధ్యక్షులు భోనమల ఖాదర్ వలి పిలుపు నిచ్చారు. రాయచోటి పట్టణంలో మంగళ వారం రాత్రి జరిగిన శ్రీ వీరభద్రస్వామి పార్వేటి ఉత్సవంలో చోటు చేసుకున్న సంఘటన చాలా దుర దృష్టకరమన్నారు. బుధవారం నాడు టిడిపి పార్టీ కార్యాల యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు బోనముల ఖాదర్ వలి మాట్లా డుతూ మనమంతా అన్నదమ్ముల్లా కలిసి మెలసి నడుస్తున్న సమయంలో కొందరు ఆకతాయిలు రెచ్చకొట్టే విధంగా మాట్లా డటం, ఇతరులను కించపరిచే విధంగా మాట్లాడటం వల్ల పట్టణంలో అశాంతి వాతా వరణం నెలకొల్పడం మంచిది కాదన్నారు. మత సామరస్యానికి ప్రతిక రాయచోటి పట్టణం అని చాటుదామన్నారు. మత విద్వే షాలకు అతీతంగా సామరస్యం, సోదం భావంతో పతి ఒక్కరు మెలగాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాయచోటిలో జరిగిన సంఘటనపై రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీసి వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని రాయచోటి పట్టణంలో ప్రశాంత వాతావరణ నెలకొల్ప డానికి అధికారులు కృషి చేయాలని ఆదేశాలు ఇస్తున్నారని ఆయన తెలిపారు. కొంతమంది ఆకతాయిలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై ఉన్నవి లేనట్లుగా లేనివి ఉన్నట్లుగా సృష్టిస్తున్నారన్నారు. మంత్రి రాష్ట్రంలో ఏ జిల్లాకు వెళ్లినా కూడా ఒకవైపు రాయచోటి ప్రశాంతంగా ఉండేందుకు కృషి చేస్తు న్నారన్నారు. రాయచోటిలో జరిగిన సంఘటన సమయంలో మంత్రి లేకపోయి నప్పటికీ కొంతమంది పని కట్టుకొని అవార్కులు చవాకులు చల్లడం సమంజసం కాదన్నారు. శాంతియుతంగా కార్యక్రమాలు జరుపుకోవాలే తప్ప రెచ్చగొట్టే విధానాలతో ఇతరులను ఇబ్బంది పెట్టడం మంచిది కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా ప్రజలందరూ సామరస్యంతో మెలగాలని ఆయన కోరారు. హిందూ, ముస్లీం వర్గాలకు చెందిన కొంత మంది ఆకతాయిలు రెచ్చగొట్టే నినాదాలు చేసి దాడికి పాల్పడడం మంచిది కాదన్నారు. నిష్పక్షపాతంగాప్రశాంత వాతావరణం కోసం పటిష్టమైనచర్యలుతీసుకోవాలని అధికారు లకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాయచోటి పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొని ఉన్నదని,ఈపరిస్థితిని చెడగొట్టడా నికి కొంత మంది అసత్య ప్రచారాలు వ్యాప్తి చేయడానికి ప్రయత్నంచేస్తున్నట్లుమాదృష్టికి వచ్చింద న్నారు.అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు అధికారులుతీసుకోవడం జరుగుతుంద న్నారు.ప్రజలందరూ సమన్వయంతో మెలగా లని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావే శంలోటిడిపి నాయకులు జుల్ఫకీర్, మస్తాన్, ఖాదర్ బాష తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో మిట్స్ కళాశాల అశ్వ్ - 2025 దిగ్విజయం

– ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకనాథ్ స్పష్టం






**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఫిబ్రవరి 21,22 తేదీల్లో అశ్వ్– 2025 జాతీయస్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ విజయోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.రెండురోజులపాటు కార్యక్రమాన్ని కళాశాల నందు ఘనంగా జరుపుకోవడం హీరోయిన్ నేహా శెట్టి,సింగర్స్ దీపు,హారిక మరియు సమీర బరద్వాజ్ లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విద్యార్థులను అలరింపజేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాదెళ్ల ద్వారకనాథ్ ప్రెసిడెంట్ ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ మాట్లాడుతూ విద్యార్థులు కలిస కట్టుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం, వారి సహకారంతో అందరిని ఉత్సాహ పరచడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.టీమ్ స్పిరిట్ అనేది ప్రతి విద్యార్థి లోనూ ఎంతో గొప్పఅనుభూతిని కలిగించిం దని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూకి తన అభిందనలు తెలియజేశారు.విద్యార్థులకు మరియు అధ్యాపకులకు జ్ఞాపికలు అంద జేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,కన్వీనర్ డాక్టర్ కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# తపాలాశాఖలో క్రిష్ణమూర్తి సేవలు అమూల్యమైనవి

– మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కితాబు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** తపాలా శాఖలో సుదీర్ఘ కాలం సేవలు అంది ంచి పదవి విరమణ పొందిన కృష్ణమూర్తి సేవలు అమోఘమైనవని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కొనియాడారు.బుధవారం పుంగనూరు నియోజకవర్గం, చౌడేపల్లె శ్రీనివాస కల్యాణ మండపంలో ఘనంగా క్రిష్ణమూర్తి పదవీవిరమణ సభ,మనవడు హర్షవర్ధన్ రామ్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సా ర్సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డితో కలిసి మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ క్రిష్ణమూర్తిని దుశ్శాలువ తో సన్మానించారు.అనంతరం క్రిష్ణమూర్తి మనవడు హర్షవర్ధన్ రాంలను దీవించారు. ఈసందర్భంగానిస్సార్అహ్మద్ మాట్లా డుతూ వృత్తిపట్ల ఎంతో అంకితభావంతో కృష్ణమూర్తి తన శేషజీవితం ఆయురారో గ్యాలు,సుఖ సంతోషాలతోగడపాలని ఆకాం క్షించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె మున్సిపాలిటీ చైర్మన్ మునుజా,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్అధ్యక్షులుఈశ్వర్ నాయక్, నాయ కులునశ్రీబాబాయ్, మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లె మహేష్ బాబు,చరణ్ హాజరైనారు.

# చలో పిఠాపురం పోస్టర్లు ఆవిష్కరణ



**వీరబల్లి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలోని రాజంపేట నియోజక వర్గ లిజనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ ఆదేశాలతో నియోజకవర్గ జనసేన నాయకుడు గుగ్గిళ్ల నాగార్జున,వార్డు సభ్యుడు గుగ్గిళ్ల వెంకటేశ్వర,వీరబల్లి మండల జనసైనికుల సమక్షంలో ఈ నెల 14న పిఠాపురంలో జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంకు సంబం ధించిన పోస్టర్ విడుదల చెయ్యడ మైంది. తరువాత జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్‌లను ప్రజలలో తీసు కోబోయే విధంగా ఆటోలపై బస్టాండ్ కూడలిలో అతికిచడం జరిగింది.ఈకార్యక్రమంలోకిషోర్, జయ రామయ్య,అనిల్ కుమార్, శ్రీనివాసులు, అలీ కుమార్, వినోద్, శశాంక్, వెంకటయ్య జన సేననాయకులుజనసైనికులు పాల్గొన్నారు.




# గురుకుల పాఠశాల విద్యార్టినీలకు పెయింటింగ్ పోటీలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటిలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ రవి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల విద్యార్థినులకు లింగ సమానత్వం గురించి పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థినులకు లింగ సమానత్వం గురించి మరింత అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ సృజనాత్మకతను ఉపయోగించి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే చిత్రాలను గీశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినులను ప్రోత్సహిస్తాయి మరియు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి.లింగ సమానత్వంపై అవగాహన పెంచడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడానికి ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థినులకు, మొదటి , రెండవ, మూడవ బహుమతులను ఈ నెల 8వ తేదిన మహిళా దినోత్సవం రోజున అందజేయనున్నారు. మహిళల భద్రతకు పోలీసుల సహాయం కొరకు డయల్ 100 లేదా 112 కు ఫోన్ చేయలన్నారు. మహిళా హెల్ప్ లైన్ నెంబర్181కి కాల్ చేయవచ్చును. లేదా మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ లోకూడాసంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల అధ్యాపకులతో పాటు, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

రైతు సంఘం కార్యదర్శి రంగారెడ్డి

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** రైతులు పండించిన పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నమయ్య జిల్లారైతు సంఘం కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రం వ్యాప్తంగా జరుగు తున్నటువంటి రైతు సంఘం నిరసనకు మద్దతు తెలియజేస్తూ అన్నమయ్య జిల్లాలో చేయడం జరిగిందన్నారు రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవ సాయానికి కేటాయించిన బడ్జెట్ ను వెంటనే మంజూరు చేసి రైతులకు అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు మార్చి నెలలో రైతుల అకౌంట్లో జమ చేయాలని అదే విధంగా రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని లేదా రైతుల దగ్గర ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి న్యాయం జరిగేలా చేయాలని కోరారు అన్నమయ్య జిల్లాలో ఉన్నటువంటి అన్న మయ్య ప్రాజెక్టును తగిన బడ్జెట్ను కేటా యించి పూర్తి చేయాలని అదేవిధంగా వెలుగల్లు ప్రాజెక్టు చిన్న కాలువలు పెద్ద కాలువలు పూర్తిచేసి ఆ కాలువలు కింద ఉన్నటువంటి చెరువులకు నీళ్లు అందిం చాలని కోరారు ఈ సమావేశంలో రాయ చోటి ఏరియా కార్యదర్శి బాలకృష్ణ రెడ్డి అధ్యక్షుడు హరినాధ నాయుడు పాల్గొన్నారు.



# శ్రీ కోదండ రామస్వామి పవిత్రోత్సవాలు ప్రారంభం



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** రెండవ అయోధ్యగా పేరు గాంచిన ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో బుధవారం టిటిడి పరిరక్షణలో ఆలయ అర్చకులు శ్రీ కోదండ రామస్వామి పవిత్రోత్సవాలను సాంప్రదాయబద్ధంగా పాంచరాత్ర ఆగమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా ఈ ఉత్సవాలకు టీటీడీ అధికారులు ఆలయాన్ని పచ్చటి మామిడి తోరణాలతో, అరటి పిలకలతో ,వివిధ రకాల పుష్పాలతో అత్యంత శోభాయ మానంగా అలంకరించారు. అంతేకాకుండా ఆలయం వెలుపల నుంచి భక్తులు లోపలికి ప్రవేశించేందుకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు



చేయడం జరిగింది. ఉత్సవాలకు ఆలయంలోని మధ్య మంటపాన్ని ,గర్భాలయాన్ని, అంతరాలయాన్ని, యాగశాలను ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. అనంతరం అర్చకులు శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో వివిధ రకాల ఆభరణాలతో పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించి వేదికపై ఆసీనులను గావించారు. పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సాంప్రదాయ పద్ధతిలో ఆలయ స్వస్తి పుణ్యావాచనము, విశ్వక్సేనుని ఆరాధన, రూత్వికరణము, పంచపాలక,అష్టదిక్పాలక,నవగ్రహ, సప్తమాతృక, మంటపారాధన, శ్రీ సీతా,రామ, లక్ష్మణ ప్రధాన కలిసస్థాపన అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పవిత్రోత్సవ పూజా కార్యక్రమాల్లో భాగంగా అర్చకులు టీటీడీ పర్యవేక్షణ చేత లోకమంతా సుభిక్షంగా ఉండేందుకు మహా సంకల్పం చెప్పించడం జరిగింది. ప్రధానంగా అర్చకులు రుత్వికులను అవవాహనం చేసి నియమించడం జరిగింది. యజ్ఞ యాగాది పూజా క్రతువుల్లో రుత్వి కరణం అనే ప్రక్రియ అత్యంత ప్రధానం. యజ్ఞయాగాలను నిర్వహించేందుకు వేదమంత్రాలను ఉచ్చరించేందుకు ఇతర క్రతవులను నిర్వహించేందుకు రుత్వికులు అవసరమవుతారు. ఈ పవిత్ర ఉత్సవాల్లో టీటీడీ పర్యవేక్షకులు ఆలయంలో భక్తి రస కావ్య భరిత కోలాటాలు, స్వామి వారి కీర్తనలు, హిందూధార్మిక ప్రవచనాలు ఏర్పాటు చేశారు. శ్రీరామ తత్వాన్ని ప్రతిబింబిస్తూ పాటల రూపంలో కోలాటాలు వేస్తూ సందడి చేశారు. ఉత్సవాల్లో ఆలయానికి వచ్చిన భక్తులను కోలాటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు సైతం అత్యంత శ్రద్ధగా కోలాటాలను వీక్షించారు. సంప్రోక్షణ కార్యక్రమాలు శ్రీ కోదండ రామాలయంలో 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు టిటిడి ఆధ్వర్యంలో అర్చకులు నిర్వహిస్తున్నారు. పవిత్రోత్సవాల్లో అర్చకులు ప్రధాన కళశాలకు నిత్యము షోడశోపచార పూజా కార్యక్రమాలు హెూమ ప్రకరణము, వేదమంత్ర పారాయణము, నిర్వహిస్తున్నారు. మొదటిరోజు సాయంత్రం ఆలయ ప్రవేశము, భగవదనుగ్రహ ప్రాసన, విశ్వక్సేనుని ఆరాధన, మహాయజ్ఞ ప్రకరణము, పవిత్రోత్సవ పుణ్యావాచనము, పంచగవ్య ప్రాసనము, రక్షా బంధనము, పర్యాగ్నికరణము , వాస్తు హెూమము, యాగశాల ప్రవేశము, ద్వజ ద్వార తోరణ కుంభారాధన, వేద దివ్య స్తోత్ర పఠనం, పాంచరాత్ర ఆగమ వేద పఠనం, మృత్యుం గ్రహణము, అంకురారోపణము, అఖండ దీపారాధన ,నివేదన బలి,





శాత్తుబలి, మహా మంగళ హారతి ,తీర్థ ప్రసాద వినియోగము స్వామివారికి మంత్రపుష్ప పఠనం తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. కోదండరామస్వామి పవిత్రోత్సవాలలో పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అశేష సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజాకార్యక్రమాలు దిగ్విజయం చేయాలని పర్యవేక్షకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీవో నటేష్ బాబు, స్పెషల్ డిప్యూటీవో ప్రశాంతి, తదితర ఆలయ టిటిడి అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



# తెలివిని అమాంతం పెంచేసే టెక్నిక్స్

**వీరబల్లి ,మేజర్‌న్యూస్ :**
మెదడు మన శరీరంలోనే ఒక సంక్లిష్టమైన అవయవం. అయినప్పటికీ శరీరంలోని అత్యంత కీలకమైన అవయవాలలో ఇది ఒకటి. మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అన్నింటికన్నా సవాలుతో కూడుకున్న పని.. మెదడు ఆరోగ్యాన్ని పెంచే ఆహారాలు తినడం వల్ల మెదడు పనితీరు, జ్ఞాపకశక్తి గణనీయంగా పెరుగుతాయి. చేపలు, బ్లూబెర్రీస్, విటమిన్ ఇ ఉన్న గుమ్మడి, సన్ ఫ్లవర్ వంటి పలుకులు, డార్క్ చాక్లెట్, అరుకూరలు. వంటివి మెదడు ఆరోగ్యాన్ని ఎంతో కాపాడతాయి. మెదడు మన శరీరంలోనే ఒక సంక్లిష్టమైన అవయవం. అయినప్పటికీ శరీరంలోని అత్యంత కీలకమైన అవయవాలలో ఇది ఒకటి. మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అన్నింటికన్నా సవాలుతో కూడుకున్న పని, మెదడుకు విశ్రాంతి, వ్యాయామం రెండూ మంచి ఔషధాల్లా పనిచేస్తుంటాయి. ఈ రెండూ తగ్గిన వారిలోనే ఇందుకు సంబంధించిన సమస్యలు మొదలవుతుంటాయి. వ్యక్తి ఏ రంగంలో రాణించాలన్నే మెదడే అతడికి పెట్టుబడి ఉత్పాదకత, సృజనాత్మకత వంటివి ఈ రోజుల్లో ఎంతో అవసరం. అంతటి ముఖ్యమైన ఈ అవయవాన్ని పట్టించుకోకుండా అనర్ధాలు తప్పవు. అందుకే రోజుకు కేవలం ఐదు నిమిషాలు చిన్నపాటి తేలిక పనులు చేసినా మన జ్ఞాపకశక్తి, మెదడు పనితీరు గణనీయంగా మెరుగుపడతాయి. మెదడుకు మేత వేసే వ్యాయామాలను మీ దినచర్యలో చేర్చుకోండి.. ఆ తర్వాత మీ వచ్చే మార్పులను మీరే గమనిస్తారు. ప్రతిరోజూ ఐదు నిమిషాలు మైండ్ ఫుల్నెస్ లేదా ఏకాగ్రతతో శ్వాస మీద ధ్యాస ఉండడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది, ఒత్తిడి తగ్గుతుంది. నాడీ సంబంధాలు బలోపేతం అవుతాయి. ధ్యానం భావోద్వేగ స్థిరత్వాన్ని, ప్రోత్సహిస్తుంది. మీ మనస్సును 5 నిమిషాలు పజిల్స్లో నిమగ్నం చేయండి. క్రాస్వర్డ్, సురోకు లేదా చెస్ సమస్యలను కలిగి ఉన్న పజిల్ సాల్వింగ్ మీ మెదడును సవాలు చేస్తుంది మరియు సమస్య పరిష్కార సామర్థ్యాన్ని, మరియు విమర్శనాత్మక ఆలోచనను ప్రేరేపిస్తుంది. ఇవి కాలక్రమేణా
మెదడు పవర్‌ను,జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి :



జంపింగ్ జాక్స్, (స్ట్రెచింగ్ లేదా బ్రిస్క్ వాకింగ్ వంటి శారీరక శ్రమ చేయడం వల్ల మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా మెరుగుపడుతుంది. ఇది మానసిక స్పష్టత దృష్టిని మెరుగుపరుస్తుంది. ఈ పెరిగిన ప్రసరణ డోపమైన్, సెరోటోనిన్ వంటి న్యూరోట్రాన్స్మిటర్ల విడుదలను ప్రేరేపిస్తుంది. ఇవి మానసిక స్థితి మరియు మెదడు పనితీరును పెంచుతాయి. క్రమం తప్పకుండా చేసే చిన్న వ్యాయామాలు మెదడులో అయోమయాన్ని తగ్గించడానికి, చురుకుదనాన్ని పెంచడానికి, రోజంతా యాక్టివ్‌గా ఉంచడానికి కూడా సహాయపడతాయి. రోజులో కొన్ని నిమిషాలు సంగీత వాయిద్యాన్ని సాధన చేయడం వల్ల మెదడు ప్లాస్టిసిటీ, చేతి-కంటి సమన్వయం, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. సంగీతం నేర్చుకోవడం వల్ల మెదడులోని చాలా ప్రాంతాలు ఉద్దీపన చెందుతాయి. మొత్తం మానసిక చురుకుదనం మెరుగుపడుతుంది. ఆలోచనలన్నింటినీ ఒక చిన్న జర్నల్ ఎంట్రీని రాయడం వల్ల మెమరీ ప్రాసెసింగ్, జ్ఞాపకశక్తి నిలుపుదల, భావోద్వేగ మేధస్సు మెరుగుపడతాయి. ఈ అభ్యాసం కమ్యూనికేషన్తో సంబంధం ఉన్న నాడీ మార్గాలను కూడా బలపరుస్తుంది. మీరు కృతజ్ఞతతో ఉన్న విషయాలను జాబితా చేయడానికి కొంత సమయం కేటాయించడం వల్ల సానుకూల ఆలోచన పెరుగుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. భావోద్వేగాలను నియంత్రించడంతోముడిపడిఉన్ననాడీ మార్గాలను బలోపేతం చేస్తుంది.మనకు లభించిన ప్రతి దానికి కృతజ్ఞతతో ఉండటం కూడా మెదడుకు ఒక వ్యాయామమే.

వాడేసిన టీ డికాషన్ను పడేస్తున్నారా?ప్రతి ఉదయం నిద్రలేచిన వెంటనే టీ తాగడం చాలా మందికి అలవాటు, టీలో కెఫిన్ ఉండటం వల్ల నిద్రమత్తును చిటికెలో దూరం చేస్తుంది. టీ తాగిన తర్వాత దాదాపు అందరూ టీ ఆకులను పారవేస్తారు. కానీ ఆ ఉపయోగించిన టీ ఆకులను కూడా ఇతర పనులను ఉపయోగిచవచ్చని చాలా మందికి తెలియరు. చాలా మంది టీ తయారు చేసిన తర్వాత టీ డికాషన్ను మొక్కలకు ఎరువుగా ఉపయోగిస్తారు. కానీ ఆ టీ డికాషన్లో చక్కెర ఉంటే మొక్క చనిపోయే ప్రమాదం ఉంది. నిజానికి టీ డికాషన్లో పెద్ద మొత్తంలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. శరీరంపై ఎక్కడైనా గాయం తగిలితే వినియోగించిన టీ డికాషన్ను ఆ ప్రాంతంలో వినియోగించవచ్చు. తద్వారా గాయం త్వరగా నయం అవుతుంది. రోజులో ఎక్కువ సమయం కంప్యూటర్ తోనే గడిపితే కళ్లు త్వరగా అలసిపోతాయి. దీనికి ఉపశమనం పొందాలంటే శుభ్రమైన గుడ్డలో వినియోగించిన టీ డికాషన్ ను ఉంచి కళ్ళపై మెల్లగా కాపడం పెట్టవచ్చు, ఇది కళ్ళకు విశ్రాంతి ఇచ్చి, చూపును మెరుగుపరుస్తుంది. అయితే వినియోగించిన టీ డికాషను ఉపయోగించడానికి ముందుగా వాటిని శుభ్రమైన నీటితో కడగాలి. ఇలా చేయడం వల్ల చక్కెరలోని తీపి పోతుంది. ఆ టీ ఆకును వివిధ అవసరాలకు అనుగుణంగా ఉపయోగించవచ్చు, పప్పు, కూరగాయలు వంటి ఇతర ఆహార పదార్థాలను పాత్రలలో వండినప్పుడు అవి జిడ్డుగా మారుతాయి. నీటితో కడిగిన తర్వాత కూడా జిడ్డు త్వరగా వదలదు. పాత్రలపై జిడ్డును తొలగించడానికి టీ డికాషన్ను బాగా మరిగించాలి. అనంతరం కాచిన టీ నీటితో పాత్రలను శుభ్రం చేస్తే.. తళతళ మెరుస్తాయి. ఇంట్లో దోమలు, ఈగలు అధికంగా ఉంటే వాటిని వదిలించుకోవడానికి ఉపయోగించిన టీ డికాషన్ బలేగా పనిచేస్తాయి. ముందుగా వాడిన టీ డికాషను ఒక కుండ నీటిలో మరిగించాలి. ఆ తర్వాత నీటిని చల్లబరిచి దానితో ఇంటి మొత్తాన్ని గుడ్డతో శుడవాలి. ఇలా చేయడం వల్ల ఇంట్లోని దోమలు, ఈగలు రెండూ పరారవుతాయి.

## మల్లూరు అమ్మ ఆలయ కమిటీ ఏర్పాటు



**చిన్నమండెం మేజర్‌న్యూస్** : మండలంలోని మల్లూరు కొత్తపల్లి గ్రామపంచాయతీల మధ్య మాండవి నది ఒడ్డున వెలసినటువంటి మల్లూరు అమ్మ దేవస్థానానికి కమిటీ ఏర్పాటు చేసినట్లు ఏవో కొండారెడ్డి తెలిపారు బుధవారం ఆలయ పరిసర ప్రాంతములో వండాడి మల్లూరు కొత్తపల్లి గ్రామాల లోగల ప్రతి పల్లెకు ఎదురు లేక నలుగురు ఆలయం వద్ద జరగబోవు 13 14 తేదీలలో అనగా గురువారం శుక్రవారం జాతరలో చేయవ లసిన పనులు తదితర అంశాలపై చర్చించి దాదాపు 30 మంది కమిటీ సభ్యులుగా ఏర్పాటు చేసినట్లు ఏమో తెలిపారు అమ్మ ఆలయం ఎండోమెంట్ ద్వారా రూపురేఖలు దిద్దుకోవడం జరుగుతున్నది ఆలయానికి గత కొన్ని సంవత్సరాల నుండి విద్యుత్ దీపాల అలంకరణ పోలీస్ నారాయణ ప్రతి సంవత్సరం వేయడం జరుగుతున్నది అలాగే ఈసారి కూడా నారాయణ విద్యుత్ అలం కరణ చేయుటకు అంగీకరించినట్లు ఏవో తెలిపారు జాతర రోజు వండాడిగి చెందిన చరణ్ కుమార్ రెడ్డి వాటర్ సప్లై తదితర అంశాలు మల్లూరు సర్పంచ్ నజీర్ కొత్తపల్లి సర్పంచ్ లక్ష్మారెడ్డి చేయుటకు అంగీకరించారు ఈ కార్యక్రమంలో వండాడి మాజీ సర్పంచ్ తెలుగుదేశం నాయకుడు వెంకట్రామిరెడ్డి భవనం వెంకటరామిరెడ్డి చక్రపాణి రెడ్డి మాజీ సర్పంచ్ ఖాదర్ బాషా ప్రతాప్ రెడ్డి ఎర్ర భాష తిమ్మారెడ్డి చల్లా రెడ్డయ్య చర్ల శంకర్ రెడ్డి రఘునాధ చింతం బాబు రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆవుల రఘునాధ విడగొట్టు రామారావు దీని మీద పల్లె ప్రసాద్ తదితరు గ్రామస్తులు పాల్గొన్నారు



## విద్యుత్ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

– సిబ్బందిని సన్మానించిన ఏడి గోవింద రెడ్డి



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం తంబళ్లపల్లె, బి.కొత్తకోట ,ములకల చెరువు,పెద్దతిప్ప సముద్రం సెక్టారులోని 120 అన్ని కేటగిరీ లకు చెందిన విద్యుత్ సిబ్బంది చేస్తున్న నిరంతర సేవను గుర్తించి మదనపల్లి విద్యుత్ శాఖ ఏడి గోవిందరెడ్డి మంగళవారం ఘనంగా సన్మానించారు.ఉదయం విద్యుత్ లైన్మెన్లదినోత్సవసందర్భంగా ఆయన మాట్లా డుతూవిద్యుత్‌సిబ్బందిమారుమూల గ్రామా లలో సైతం విద్యుత్ అంతరాయం లేకుండా రైతులకు,వినియోగదారులకు అందుబాటులో ఉండి విపత్కర సమయాల్లో సైతం రేయిం బవళ్ళు కృషిచేసిన సిబ్బంది పనితీ రును కొనియాడారు.భవిష్యత్తులో సైతం విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ రైతులు,వినియో గదారుల మన్ననలు పొందుతూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం సన్మానం పొందిన విద్యుత్ శాఖ సిబ్బంది ఏడి గోవిందరెడ్డిని మూకుమ్మడిగా సన్మానించి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజాసేవ కోసంమీఆదేశాలుపాటిస్తామని హామీ ఇచ్చా రు.కార్యక్రమంలోఏఈలు గిరి,రామలక్ష్మణ్, తంబళ్లపల్లె లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్,నాలుగు సెక్టార్ల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం

– గృహ నిర్మాణ శాఖ ఏఈ చంద్రశేఖర్ రెడ్డి



**కలికిరి మేజర్‌న్యూస్:** మండలంలోని గృహ నిర్మాణ లబ్ధిదారులు ఎస్సీ ఎస్టీ బీసీ ల లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం అందుతుందని గృహనిర్మాణశాఖ అసిస్టెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ వారి తరఫున ప్రభుత్వం వారు "2019 నుండి 2024వ సం.వరకు మంజూరు అయి,ప్రస్తుతం పునాది, గోడలు మరియు మోడలింగ్ దశల వరకు ఉన్న ఎస్సీ.బీసీ లబ్ధిదారులకు ప్రభుత్వం వారు అదనంగా 50 వేల రూపాయలను అదేవిధంగా ఎస్టీ లకు 70 వేల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు తెలియజేసారు . కావున ఎస్సీ .ఎస్టీ మరియు బీసీ లబ్ధిదారులు వారి యొక్క కుల ధ్రువీకరణ పత్రములను ఒరిజినల్ కాపీలను ఏ.ఈ హౌసింగ్ కార్యాలయంలో గాని లేక మీయొక్క సచివాలయం వద్ద గల ఇంజనీరింగ్ అసిస్టెం ట్ వారికి రెండు మూడు రోజులలో అంద జేయ వలసినదిగా కోరారు .కావున స్వంత స్థలములలో కానీ లేఅవుట్‌లోకానీ ఇల్లు మం జూరైన లబ్ధిదారులు "2019 నుంచి 2014 వరకు మంజూరై ఇంక నూ పూర్తికాని బి ఎల్.ఆర్ ఎల్. ఆర్ సి లబ్ధిదారులకు రూ "1,80,000 కాకుండా అదనంగా బీసీలకు, ఎస్సీలకు 50వేలు మరియు ఎస్టీలకు 70 వేల రూపాయలను ఇస్తున్నారు.కావున మీరు మీ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసు కొనవలసినదిగా తెలిపారు .అలాగే మీకు మీ ఇంటికి కావలసిన సిమెంటు, కమ్మి, గోదాములో అందుబాటులో ఉన్నదని ఈ అవకాశాన్ని గృహ నిర్మాణ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టి.బి అంతం మన పంతంతో

**కలికిరి మేజర్‌న్యూస్ :** టి.బి వ్యాధి అంతం మన పంతంతో అని ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్‌రఫీ,టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి వారి ఆదేశాను సారం టి.బి వ్యాధి అవగా హనా మాసోత్సవాలలో భాగంగా మండలం లోని మేడికుర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఈసందర్భముగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ రెండు వారాలకు పైబడి దగ్గు, రోజు రాత్రి పూట జ్వరం రావడం, ఛాతిలో నొప్పి, గస, ఆయాసం, నీరసం, బరువు తగ్గడం, ఆకలి లేక పోవడం, గళ్ళ పడటం, రక్తం చక్కలు గళ్ళ లో కనిపించడం వంటి లక్షణాలు ఉంటే టి.బి వ్యాధి అని అనుమా నించి ఆశా కార్యకర్తను సంప్రదించి ప్రభుత్వ అస్పత్రిలోగళ్ళపరీక్షలుచేయించాలని తెలిపా రు. టి.బి వ్యాధి ఒకరి నుండి మరొకరికి నోటి తుంపరల ద్వారా వ్యాపిస్తుందని, ఒకవేళ వ్యాధి ఉందని నిర్ధారణ ఐతే ఆరు నెలలు మందులు డాక్టర్ ఆధ్వర్యంలో తినాలి అని, చికిత్స కాలం లో రోగికి మంచి పౌష్టి కాహారంతీసుకోవడానికి ప్రధానమంత్రి పో షణఅభియాన్‌పథకంకిందవేయి రూపా యలువారిఖాతాలోజమ చేస్తారని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలోహెచ్‌ఎమ్.జాకీర్, ఉపాధ్యా య బృం దం, విద్యార్థులు పాల్గొన్నారు.



## మండలంలోని రైతులు,ప్రజా సమస్యలను పరిష్కరించాలి

– ఎంపిడిఓ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** రైతులు,ప్రజా సమస్యలను పరిష్కరించాలంటూ భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి అంజనప్ప ఆధ్వర్యంలో మండలం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగం ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్,రైతు సమస్యలు పరిష్కరించాల న్నారు.కూటమి ప్రభుత్వాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవచూపి గత సంవత్సరం 2023 నుండి 2025 సంవత్సరం విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించి విద్యారం గాన్ని ప్రోత్సహించాలని ప్రైవేటు స్కూల్,కాలేజీలు స్కూల్ ఫీజులు నుంచి దోపిడీ చేస్తున్నారు.రెవెన్యూ సమస్యలు రైతాంగం నుండి అధికారులు దోచుతున్న దోపిడీతనాన్ని అరికట్టి రైతుల రెవిన్యూ సమస్యలను పరిష్కరిస్తారని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా,ఇన్ పుట్ సబ్సిడీ రైతాంగం ఆన్లైన్ చేసుకొనుటలో వన్ బీలు రాకుండా డీకేటి భూములకు ఆన్లైన్ జరగకుండా ఎన్నో అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ,సన్న,చిన్నకారు రైతు వన్ బీలు రాక క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకొనటలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. లేనియెడల దశలవారీగా గ్రామస్థాయి నుండి మండల స్థాయి జిల్లాస్థాయి వరకు సీపీఐ ఆధ్వర్యంలో తీవ్రంగా ఉద్యమాలు చేపడతా మని హెచ్చరించారు.ములకలచెరువు మండలం,సోంపల్లి గ్రామం నందు అడవినాయునిచెరువుపల్లి తాగునీటి సమస్యను సెక్రెటరీ రమేష్ ప్రైవేటు వ్యక్తులు శ్రీనివాసులు రెడ్డికి అప్పగించి పంచా యతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. సోంపల్లి గ్రామం నందు కృష్ణమూర్తి అనే వ్యక్తి ఇంటి పన్ను కట్టుకోమని ఎన్నో అర్జీలు సమర్పించిన నిర్లక్ష్యం వహిస్తూ 2023 సంవత్సరము నుండి ఇంత వరకు ఇంటి పన్ను స్వీకరించలేదని, ఇలాంటి సమస్యలు ఎన్నో ఉన్నా యని,వీరిపైన ప్రభుత్వ ఉన్నత అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, భూ సమస్యల రైతులు,భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ఏఐవైఎఫ్ సం ఘం నాయకులు అశోక్,ఏఐటియుసి తంబళ్లపల్లి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎస్.సలీం బాషా,రైతు సంఘం నాయకులు మల్లికా ర్జున, భాస్కర, ఉత్తన్న,సుబ్బన్న,జయరాం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అండగా నిలుస్తున్న వెలుగు ప్రత్యేక పాఠశాల

– సంస్థ కార్యదర్శి యం.ఉదయ్ మోహన్ రెడ్డి స్పష్టం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వికలాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహకారంతో మదనపల్లె మండలం కోళ్లబైలు పంచా యతీ, అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి దివ్యాంగులకు వినికిడి యంత్రా లను,వీల్ చైర్స్ ని అందజేశారు.అన్నమయ్య జిల్లా,మదనపల్లిలో గల వెల్ విషర్స్ ఆర్గనైజషన్ సెక్రటరీ గిరీష్ వెలుగు సంస్థకు విచ్చేసి వెలుగు ప్రత్యేక పాఠశాల,వెలుగు వృద్ధాశ్రమాన్ని సందర్శించి,గరుండ సెంటరులోని దివ్యాంగులు తయారు చేసిన గ్రీటింగ్ కార్డ్స్ ను చూసి వారిని అభినందించారు.గ్రీటింగ్ కార్డ్స్ ని కనుగోలు చేశారు. అనంతరం తనవంతు సహాయంగా వెలుగు సంస్థ దివ్యాంగులకు,వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలియజేశారు.అలాగే గిరీష్ కోరిక మేరకు మదనపల్లి పట్టణం శివాజీ నగరులో నివాసముంటున్న బధిరుడైన సలాది రమణ,రామ్ నగర్ లో నివాసం ఉంటున్న ధర్మవరం రామాచారి అనే వృద్ధునికి వెలుగు సంస్థ ఆవరణంలో వినికిడి యంత్రాలను అంద జేసినట్లు వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి తెలిపారు.అదేవిధంగా గుర్రంకొండ మండలం యల్లంపల్లిలోకి చెందిన ఉంటున్న దివ్యాంగుడు బి.హరినాథ్ రెడ్డి (17) వీల్ చైరును అందించారు.కురబలకోట మండలం సింగన్నగారి పల్లికి చెందిన చలపతి కుమారుడు మంజుల ప్రేమ్ కుమార్ అనే దివ్యాంగునికి వీల్ చైర్ ను అందజేశారు.ఈ సందర్భంగా తాము కోరిన వెంటనే సేవా దృక్పథంతో ఉపకరణాలను అందించిన వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డికి గిరీష్,రమణ,రామాచారి, ఉమా, బి.హరినాథ్ రెడ్డి,చలపతిలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధి పనులు కల్పించి,వలసలు నివారించండి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రజలకు ఉపాధి హామి పనులు కల్పించి,వలసలు నివారించాలంటూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బికెఎంయూ నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో వ్యవసాయ పనులు లేనందున వ్యవసాయ కూలీలు,పేదలు వలసబాట పట్టారన్నారు.ఇప్పటికే చాలా ఇళ్లకు తాళాలు వేయడంతో గ్రామాలకు గ్రామాలే ఖాళీ అయ్యాయన్నారు.వ్యవసాయ కూలీలకు జీవించే హక్కును కల్పించిన ఉపాధి హామీ చట్టాన్ని పారదర్శంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కూలీలు జీవించడమే కష్టమైన ప్రస్తుత కాలంలో ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు.ఉపాధి హామీ కూలీలకు రోజు వేతనం రూ.700 ఇవ్వాలని,ఏడాదికి 200 రోజులు పని కల్పించాలన్నారు.జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించి,చేసిన పనికి సకాలంలో వేతనాలు చెల్లించడంతోపాటు పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు.రాజకీయ జోక్యాన్ని ముఖ్యంగా అధికార పార్టీ నాయకుల ప్రమేయాన్ని




నివారించి,గ్రామాలు వదిలి వెళ్లిన వారిని తిరిగి గ్రామాలకు రప్పించి ఉపాధి పనులు కల్పించాలన్నారు.రాయలసీమ ప్రాంతాల్లో చదువులు పూర్తిచేసుకున్న నిరుద్యోగుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకొని ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.ఇందుకోసం రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం,వ్యవ సాయానికి తాగు,సాగునీరు అందిస్తే పుష్కలంగా పంటలు పండి వలసల నివారణ తగ్గుముఖం పడుతుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కారణాలతో తీసివేసిన ఉద్యోగాలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని,క్షేత్రస్థాయి సిబ్బందిపై కక్ష్య వేధింపులను నివారించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు షేక్ ముబారక్,తిరుమల, చంద్రశేఖర్, మునికాటయ్య, బాలు,కుమారి,లక్ష్మమ్మ,రామప్ప,రెడ్డెప్ప,రాకేష్‌తదితరులు పాల్గొన్నారు.

## “ధనపాల” వారి వివాహ మహోత్సవంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన బత్యాల





**రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ :** బుధవారం నాడు మైదుకూరు పట్టణంలో డీసీఎల్ కళ్యాణ మండపం నందు జరిగిన మైదుకూరు వాస్తవ్యులు తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ధనపాల్ యుగంధర్‌కుమార్తెవివాహ మహోత్సవంలో పాల్గొని“గురుమౌనిక – నవీన్” అను నూతన వధూవరులను శాలువాతో సత్కరించి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిశ్రీబత్యాలచంగల్‌రాయుడు ఆశీర్వదించారు. కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీలనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి, వనిత క్లబ్స్ ఆధ్వర్యంలో వాసవి చేయూత పెన్షన్ పంపిణీ కార్యక్రమం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు వాసవి మరియు వనిత క్లబ్ ఆధ్వర్యంలో 12 మంది పేదలకు 500 రు వాసవి చేయూత పెన్షన్ పంపిణీ కార్యక్రమం మరియు డాక్టర్ కోర్స్ కు ఆర్థిక సహాయం చేసిన కామిశెట్టి చక్రవర్తి ద్వారా డాక్టర్ కోర్సు పూర్తి చేసిన ఆర్యవైశ్య ఆడబిడ్డ డాక్టర్ దేవతి మౌనిక కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు వాసవి మరియు వనిత క్లబ్ కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగినది.




## గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ జాబ్ మేళాకు విశేష స్పందన







**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైల్వేకోడూరు గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ కార్యాలయం నందు ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కోడూరు మాజీ ఉప సర్పంచ్ నార్జాల హేమారాజ్ మాట్లాడుతూ జాబ్ మేళా ద్వారా రైల్వే కోడూరు యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం సంతోషమన్నారు. ఉద్యోగాలకు ఎంపిక అయిన వారు నిబద్ధతతో పనిచేస్తూ మంచి ఉన్నత స్థానాలకు వెళ్లాలన్నారు. ఎంపిక కాని యువత నిరుత్సాహపడకుండా మళ్లీ ప్రయతించాలన్నారు. రిలయన్స్ డిజిటల్ వంటి పెద్ద కంపెనీలు మరిన్ని కోడూరులో ప్రారంభించాలన్నారు. ప్రతినెలా రైల్వేకోడూరులో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని నిరుద్యోగ యువత వారి వివరాలను డాక్టర్ గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ కార్యాలయంలో నమోదు చేసుకుంటే ఉద్యోగ అవకాశాలు తెలుపుతామని ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి తెలిపారు. ఈ రోజు జాబ్ మేళా కు 94 మంది హాజరు కాగా 20 మందికి ఉద్యోగ అవకాశాలు లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రిలయన్స్ డిజిటల్ ప్రతినిధులు బి. అశోక్ కుమార్, కె.లీలాకృష్ణ, ట్రస్ట్ కోఆర్డినేటర్లు లోకేష్ , పల్లవి నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## వెంకట రాజంపేట వద్ద రెండు బైకులు ఢీ

### – ఒకరికి గాయాలు – మరో వ్యక్తి పరారు




**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం వెంకటరాజంపేట వద్ద ఉన్న శ్రీనివాసపురం దగ్గర రెండు బైకులు ఢీకొన్న ఘటనలో నవీన్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకెళ్తే పుల్లంపేట మండలం అప్పరాజుపేటకు చెందిన నవీన్ రాజంపేట నుండి తిరిగి తన స్వగ్రామమైన అప్పారావుపేటకు తన ఏపీ 40 సి ఈ 8513 నంబర్ గల పల్సర్ 220 ద్విచక్ర వాహనంలో వెళుతుండగా కోడూరు నుండి రాజంపేట వైపు వస్తున్న ఏపీ 39 బి ఏ 6927 నెంబర్ గల ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొంది. ఈ ఘటనలో నవీన్ కు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాల పాలైన నవీన్ ను స్థానికులు రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇదిఇలా ఉండగా నవీన్ బైక్ను ఢీకొన్న మరో స్కూటర్ లో వస్తున్న వ్యక్తి ప్రమాదం జరిగిన వెంటనే తన బైక్ తో సహా పరారయ్యాడు. ఘటనలో పరారైన వ్యక్తి యొక్క బైకు నెంబర్ ప్లేట్ మాత్రమే దొరికింది. ఢీకొన్న వ్యక్తి ఎవరు, అతని పూర్తి వివరాలు దొరికిన నంబర్ ప్లేట్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## శాస్త్రోక్తంగా శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మహా సంప్రోక్షణకు అంకురార్పణ

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మహా సంప్రోక్షణ మరియు కుంభాభిషేకంకు బుధవారం సాయంత్రం 5.30 గంటలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. మహా సంప్రోక్షణ సందర్భంగా ఉదయం శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులను ప్రత్యేక వేదికపై వేంచేపు చేసి బంగారు ఆభరణాలు, పుష్పమాలతో అలంకరించి విష్వక్సేన పూజ, యజమాన సంకల్పం, ఆచార్య రుత్విక్ వరణంతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. టీటీడీ ఆగమ సలహాదారులు మరియు ప్రధాన కంకణబట్టర్ శ్రీ రాజేష్ స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది . సాయంత్రం 5.30 గంటలకు ఆలయంలో విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, వాస్తు హోమం, పంచగవ్య ప్రోక్షణము, ధ్వజ కుంభారాధనములు, మృత్సంగ్రహణము, అంకురార్పణం నిర్వహించారు. ఆలయ విమాన గోపురానికి రూ. 43 లక్షలతో నూతనంగా తయారు చేసిన స్వర్ణ కళశానికి యాగశాలలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవోలు శ్రీ నటేష్ బాబు, శ్రీమతి ప్రశాంతి, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నవీన్, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి

**చిట్వేలే మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అత్యున్నత ప్రమాణాలతో నెలకొల్పబడిన పద్మావతి పాఠశాల యందు చిట్వేలి మండల ఎస్సై రఘురాం ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలో పాటించాలని మీరు ఎక్కడైనా ప్రయాణం చేసేటప్పుడు మీ ఎదురుగా రెడ్ లైట్ గ్రీన్ లైట్ ఎల్లో లైట్ ఎదురైనప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని దానిపైన క్షుణ్ణంగా వివరించారు అలాగే రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించి రోడ్డును దాటాలని రోడ్డుపైన నడిచేటప్పుడు ఎడమవైపున మాత్రమే నడవాలని నిబంధనలు ఉల్లంఘిస్తూ మీరు ప్రవర్తిస్తే ఏదైనా జరిగితే జీవితం చిన్న భిన్నం అవుతుందనివిద్యార్థులకు ఉద్బోధించారు అలాగే యువకులను కూడా ఆయన హెచ్చరించారు మితిమీరిన వేగం ప్రమాదకరమని ఎప్పుడూ కూడావేగంగాప్రయాణించకూడదని హెల్మెట్ కచ్చితంగా ధరించాలని మద్యపానంసేవించివాహనాన్ని నడపకూడదని ఆయన తెలియజేశారు మీరు అనగా ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయలుదేరేటప్పుడు తమ ఫ్యామిలీ కుటుంబం ఉంది అని గుర్తుం చుకొని జాగ్రత్తగా ప్రయాణించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో పద్మావతి స్కూల్ కరస్పాండెంట్ మాదినేని నరేష్ కుమార్ డైరెక్టర్ లతా లావణ్య హెడ్మాస్టర్ బాబు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు







## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం మదనపల్లె మండలంలో జరిగింది. తాలూకా పోలీసుల కథనం మేరకు మదనపల్లె పట్టణం రెడ్డీస్ కాలనీకి చెందిన రాజన్న నాయుడు కుమారుడు దద్దాల శశికుమార్ నాయుడు (32) స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు కాలేజీలో పని చేస్తున్నాడు. ద్వి చక్రవాహనంలో తన స్నేహితుడుని పుంగనూరులో వదిలి మదనపల్లెకు బయల్దేరాడు. మార్గ మధ్యంలోని బసినికొండ వద్ద టిప్పర్ ఢీకొనడంతోతీవ్రంగాగాయపడ్డాడు. గమనించిన స్థానికులు 108లో బాధితున్ని స్థానిక జిల్లాప్రభుత్వఆసుపత్రికితరలించారు. పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కళా వెంకట్రమణ తెలిపారు.

# అన్నమయ్య జిల్లాలో రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి తనిఖీలు







**కురబలకోట,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలో రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి పలుచోట్ల తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో భాగంగా ఈరోజు కురబాలకోట మండలంలోని మట్లి వారిపల్లి విలేజ్ లోని అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్, కేజీబీవీ స్కూల్,ఆదర్శ పాఠశాల, జడ్పీ హైస్కూల్, ముదివేడు, తంబళ్లపల్లి మండలం, కుక్క రాజు పల్లి లోని రేషన్ షాపు నంబర్ 17, అంగన్వాడీ సెంటర్, సివిల్ సప్లైస్ గోడౌన్, ట్రైబల్ గురుకులం స్కూల్ కేజీబీవి స్కూల్ హాస్టల్ తనిఖీలు నిర్వహించి, ఆహార నాణ్యత పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూపిల్లలకు బాల్యం చాలా ముఖ్యమైనదని, పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో ఆహారం కూడా అంతే ముఖ్యమని తెలిపారు, పౌర సరఫరాల శాఖ ద్వారా పొందే బియ్యం నాణ్యతను పరిశీలించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రేషన్, స్కూల్స్, అంగన్వాడీ, వెల్ఫేర్ హాస్టల్స్ కు నాణ్యమైన బియ్యం ను అందజేస్తున్నాయని, ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం ఇంట్లో కానీ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, వెల్ఫేర్ హాస్టల్స్ లో వండేటప్పుడు గంజి వంచవద్దని అత్తెసరు ( సరికి సరి ) పద్ధతిలో అన్నం వండుకోవాలని, ఇలా చేయడం వల్ల ఆహారంలోని పౌష్టికత పుష్కలంగా ఉంటుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించి మంచి నిర్ణయాలతో పాలు, గుడ్లు, వంటి అధిక విటమిన్, ప్రోటీన్ లు కలిగిన ఆహారాన్ని పిల్లలకు అందిస్తున్నాయని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటే చదువులో ముందడుగు వేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమములో డిఎస్ఓ రఘురాం , జిల్లా విద్యాశాఖాధికారిగారు, ఐసిడిఎస్ సిడిపిఓ,ఫుడ్ సేఫ్టీ అధికారి, సాంఘీక, వెనుకబడిన, గిరిజన శాఖ అధికారులు , ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులతో పాటు తహసీల్దార్లు, ఇతరమండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శాన్విలో ఘనంగా ఫుడ్ ఫెస్ట్ వేడుకలు

### ఆహార పదార్థాలను ప్రదర్శించిన విద్యార్థులు



రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట మండలం తాళ్లపాక రోడ్డులోని శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాల నందు ఈరోజు ఘనంగా ఫుడ్ ఫెస్ట్ వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఇంట్లో తల్లిదండ్రుల సహాయంతో కొందరు, మరికొందరు స్వయంగా వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ వంటకాలు వంటకాల ప్రదర్శన ఫుడ్ ఫెస్టివల్ లో ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచాయి. ఉన్నాయి. చైర్మన్ శ్రీ కొండూరు శరత్ కుమార్ రాజు ఈ ఫుడ్ ఫెస్టివల్ ను మొదటగా ప్రారంభించి పిల్లలు స్వయంగా తయారు చేసిన వంటకాలను ఉపాధ్యాయులతో కలిసి రుచి చూసి వంటలను స్వయంగా తయారు చేసిన విద్యార్థులను వారికి సహకరించిన సహకరించిన తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినంధించారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ కుటుంబమంతా పది కాలాల పాటు ఆరోగ్యంగా జీవించాలంటే మొదటగా ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ముఖ్యంగా తల్లులు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని వండి కుటుంబ సభ్యులకు వడ్డిస్తే ఆ కుటుంబంలోని వారంతా ఆరోగ్యకరంగా ఉంటారని అదేవిధంగా వారు జీవితంలో ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ముఖ్యంగా కుటుంబంలోని పిల్లలకు చిన్నప్పటి నుంచే వంటలు నేర్పిస్తూ వారికి పోషక విలువలతో కలిగిన ఆహారాన్ని ఆస్వాదించేలా దుష్టిని మరలించి జంక్ ఫుడ్‌కు స్వస్తి పలికినప్పుడు, సమాజమే ఆరోగ్యకరంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీ కొండూరు శరత్ కుమార్ రాజు, సి. ఇ. ఓ శంకర్ రాజు , ప్రిన్సిపల్ విజయ నిర్మలా , వైస్ ప్రిన్సిపల్ జయశ్రీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , పిల్లలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోర్టు ప్రాంగణంలో చల్లని మంచినీటి సౌకర్యం ఏర్పాటు




**పెనుకొండ మార్చి 5 మనంన్యూస్ :** పెనుకొండ కోర్టు నందు బుధవారం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాల్మీకి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కోర్టు కక్షిదారుల కోసం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బ్లూ స్టార్ వాటర్ డిస్పెన్సెర్ తో చల్లని నీరు సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. దీని ఖర్చులను బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొంత మంది న్యాయవాదులు చేయూతనిస్తూ కోర్టుకు హాజరగు కక్షి దారుల కోసం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేశారు వాటిని సీనియర్ సివిల్ జడ్జీ వాసు దేవన్, జూనియర్ సివిల్ జడ్జీలు ముజీబ్ పసఫల, బొజ్జప్ప చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నారాయణ, శివశర్మ, వైఎస్ఆర్సీపీ లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ నాగరాజు, నాగిరెడ్డి, జావేద్, గౌతమి, హరీష్,నాగేంద్ర, కిరణ్, హరికృష్ణ, న్యాయవాది సహాయకులు పవన్ కుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓపెన్ ఇంటర్ పరీక్షా కేంద్రాల ఆకస్మిక తనిఖీ

### – వన్ టౌన్ సీఐ ఎరిషా వలి వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణంలో మంగళవారం ఓపెన్ ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఒకటో పట్టణ సీఐ ఎరిషావల్లి ఫ్లయింగ్ స్క్వాడ్ తో కలిసి తనిఖీ చేశారు.మదనపల్లె పట్టణ కేంద్రంగా జడ్.పి. హైస్కూల్,కోటబడి,బాపూజీ మున్సిపల్ హైస్కూల్ సెంటర్లు కేంద్రంగా సుమారు 600 మంది విద్యార్థులు ఓపెన్ ఇంటర్ పరీక్షలురాస్తున్నారు. 3వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కాగా పెద్ద ఎత్తున మాస్ కాపీయింగ్ జరుగుతోందని ఆరోపణలు వచ్చాయి.ఈ నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద స్లిప్పులు దొరకడంతో వచ్చిన ఆరోపణలు వాస్తవమేనని తెలిసింది.కాగా బుధవారం లాంగ్వేజ్ పరీక్ష జరిగింది. ముఖ్యంగా కోటబడికేంద్రంగాఉర్దూపరీక్షను అభ్యర్థులకు బదులు ఇతరులు పరీక్ష రాస్తున్నారని పెద్ద ఎత్తునఆరోపణలురావడంతోసీఐ ఎరిసావల్లి, ఫ్లయింగ్‌స్క్వాడ్‌తనిఖీలుచేపట్టారు.ఈ తనిఖీల్లో నిబంధన లకు విరుద్ధంగా ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లను కలిగి ఉండడం గుర్తించారు. విద్యార్థుల హాల్ టిక్కెట్లను పరిశీలించారు.



# సామాజిక తనిఖీపై దుష్ప్రచారాలు నమ్మొద్దు



**కలికిరి మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయఉపాధిహామీపథకంపై దుష్ప్రచారాలు సబబు కాదని మండల అభివృద్ధి అధికారి భానుమూర్తి రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18వ విడత సామాజిక తనిఖీలో భాగంగా 2023, 20 24 ఆర్థిక సంవత్సరానికి గాను చేసినటువంటి పనులపై సామాజిక తనిఖీ బృందంగతంలోక్షుణ్ణంగాపరిశీలించి మండల కమిటీ సమావేశంలో నివేదికలు సమర్పించారని అది అందరికీ విధేయతమేనని, అయితేకొంతమందిసామాజిక మాధ్యమాల్లో సామాజిక తనిఖీపై దృశప్రచార చేస్తున్నారని ఇదిసబబుకాదని ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.